సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

హనుమకొండ చౌరస్తా, జూలై 25 : రాష్ట్ర బడ్జెట్‌లో హనుమకొండ జిల్లాకు నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ అదాలత్ అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీజేపీ జిల్లా నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్‌రెడ్డి, జయంత్‌లాల్, వల బోజు శ్రీనివాస్, సారంగపాణి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్ రుణాలను త్వరగా రికవరీ చేయాలి

టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

సుబేదారి, జూలై 25 : జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అభివృద్ధికి సమష్టిగా పని చేద్దామని బ్యాంకు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. గురువారం నక్కలగుట్టలోని డీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బ్యాంకు లోన్ పాలసీ మేకింగ్ కమిటీ, జిల్లా మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. బ్యాంకు రుణ పాలసీపై మార్గదర్శకాలు, దీర్ఘకాలిక రుణాలు, డిపాజిట్లపై చర్చించారు. పెండింగ్ రుణాలను వెంటనే రికవరీ చేయాలన్నారు. సమావేశంలో బ్యాంకు సీఈవో వజీర్‌సుల్తాన్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్లు జగన్‌మోహన్, యాదగిరి, జీఎం ఉషశ్రీ, టెస్కాబ్ నోడల్ ఆఫీసర్ లత, నాబార్డు డీడీఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బల్దియా టౌన్ ప్లానింగ్‌లో బదిలీలు

వరంగల్, జూలై 25 : బల్దియా టౌన్ ప్లానింగ్ విభాగంలో ఉద్యోగుల బదిలీలు జరిగాయి. అసిస్టెంట్ సిటీప్లానర్‌తో పాటు ఇద్దరు టీపీవో, నలుగురు టీపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఏసీపీ శ్రీనివాస్‌ను గ్రేటర్ హైదరాబాద్, టీపీవో ఎండీ బషీర్‌ను హుజూరాబాద్, కే సుష్మను పరకాల మున్సిపాలిటీకి బదిలీ చేశారు. టీపీఎస్ శ్రావణి సిరిసిల్ల రాజన్న, సంధ్య నర్సంపేట, కావ్య కామారెడ్డి మున్సిపాలిటీలు, ఎం తేజస్విని ఖమ్మం కార్పొరేషన్‌కు బదిలీ అయ్యారు. అలాగే గ్రేటర్ కార్పొరేషన్‌కు వివిధ మున్సిపాలిటీల నుంచి ఆరుగురు బదిలీపై వచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ నుంచి టీపీవోలుగా ఎస్ రజిత, ఎండీ ఇర్షాద్ ఇక్కడికి వచ్చారు. టీపీఎస్‌లుగా భూపాలపల్లి మున్సిపాలిటీ నుంచి పూజారి అవినాశ్, రామగుండం కార్పొరేషన్ నుంచి రాగం సతీశ్, వీ ప్రశాంత్, సిరిసిల్ల నుంచి పీ నవీన్ బదిలీపై వచ్చారు.

'నాలుగో తరగతి ఉద్యోగుల బదిలీలు నిలిపివేయాలి'

అధికారులతో మాట్లాడుతున్న కార్మిక నేతలు

వరంగల్, జూలై 25 : గ్రేటర్ కార్పొరేషన్‌లో నాలుగో తరగతి ఉద్యోగుల బదిలీలను నిలిపివేయాలని కార్మిక సంఘాల నేతలు కోరారు. ఈ మేరకు బల్దియా అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్‌తో గురువారం చర్చలు జరిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం మున్సిపల్ శాఖలో నాలుగో తరగతి ఉద్యోగులను బదిలీ చేయాలని నిర్ణయించడం సరికాదన్నారు. కార్మికులను అభద్రతకు గురిచేయవద్దని కోరారు. దీనిపై అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్ స్పందిస్తూ కార్మిక సంఘాల డిమాండ్‌ను కలెక్టర్ దృష్టికి తీసుకపోయి ప్రభుత్వానికి నివేదించేలా సహకరిస్తామని తెలిపారు. చర్చల్లో కార్మిక సంఘాల నాయకులు బోట్ల భిక్షపతి, ఏల్పుల ధర్మరాజు, వేల్పుల సారంగపాణి, మున్నంగి రఘు, తెలకపల్లి మూర్తిరాజు, జన్ను ప్రకాశ్, పుల్లా రమేశ్, నమిండ్ల కృష్ణాస్వామి, రమేశ్, షమీం పాల్గొన్నారు.

ఎంపీవోను కలిసిన మహేందర్‌రెడ్డి

కరుణాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

హసన్‌పర్తి, జూలై 25 : కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పొరెడ్డి మహేందర్‌రెడ్డి మండల పంచాయతీ ఆఫీసర్ (ఎంపీవో) కరుణాకర్‌రెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగిళ్లపల్లి తిరుపతి, నాయకులు రేనుకుంట్ల అశోక్, పల్లె దయాకర్, చందరాజు, సంతోశ్ ఉన్నారు.

సిఖ్వాల్ బ్రాహ్మణ సమాజ్ జిల్లా అధ్యక్షుడిగా భగీరథ్ పాండే

వరంగల్, జూలై 25 : సిఖ్వాల్ బ్రాహ్మణ సమాజ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా భగీరథ్ పాండే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం సమాజ్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సమాజ్ పెద్దలు దేవీలాల్ జోషీ, జగదీష్ జోషి, రాధేశ్యాం జోషీ, రమేశ్ కోలారియా, హరీశ్ వ్యాస్, బంకట్ పాండ్యా, సురేశ్ జోషి, చంద్రప్రకాశ్ జోషి, గోపాల్ పండిత్, మోహన్ జోషి, రాజు జోషి, జగదీష్ ఉపాధ్యాయ, కపిల్ పాండ్యా, గోరు పాండ్యా పాల్గొన్నారు.

Balaji Institute of Technology & Science
(AUTONOMOUS)
ISO 9001:2015 Certd. Inst. Estd.: 2001
Laknepally, NARSAMPET, Warangal : 9866078590, 9866050044
Accredited by NBA (UG: CE, EEE,ME, ECE & CSE) & NAAC A+ grade
SPOT ADMISSIONS
B.Tech-II Yr. LATERAL ENTRY
The Candidates who have qualified in TGECET-2024 and possessing 44.5% and above (for OC) and 39.5% and above for (BC, SC, ST) in the relevant Diploma/ B.Sc. Examination are informed to attend the Institutional spot admissions for admission in to B.Tech II year Lateral Entry on 30.07.2024 at 10:00 am at the institute office for the vacant seats.
Attend with all Original Certificates, 1 set of Xerox copies and necessary fees.
The spot admissions will be made as per the guidelines issued by the Convener, TGECET-2024,
Courses : CIVIL, EEE, MEC, ECE, CSE, CSW, CSM, CSO & CSD
College Buses and Separate Hostel for Boys & Girls with in Campus - PRINCIPAL

SUMATHI REDDY INSTITUTE OF TECHNOLOGY FOR WOMEN
Learning at its best
(SR Educational Academy)
College Code | SRIW
Ananthasagar, Hasanparthy, Hanumakonda - 506 371
Email: principal@sritw.org, www.sritw.org
Mobile: +91 90526 36390, 96181 22472
Approved by AICTE | Affiliated to JNTUH | Accredited by NAAC with 'A' Grade | Accredited by NBA
SPOT ADMISSIONS : ECET 2024-25
Few seats are available in II-B.Tech (Lateral Entry) CSE, CSE(AI&ML) and CSE(DS), CSE(Cyber Security) and ECE branches for the academic year 2024-25. Interested eligible candidates who have not taken admission in any other institution can attend for Spot Admissions on 30.07.2024 at 10:00a.m. Students are advised to attend Spot Admissions with all original certificates and necessary fee.
Admissions will be made as per the guidelines issued by the Convenor, TSECET-2024.
Note: The Candidates admitted under Spot Admissions are not eligible for fee reimbursement/scholarship.
Date:26.07.2024 Sd/- Secretary & Correspondent

VAAGDEVI ENGINEERING COLLEGE
An Autonomous Institution (Accredited by NAAC with "A+" Grade
Private Un-Aided Non-Minority, Approved by AICTE & Affliated to JNTUH
Khammam Road, Bollikunta, Warangal - 506005, Telangana State.
SPOT ADMISSIONS ECET- 2024-25
Few seats are available in B.Tech : ECE, CSE, CSE(AI & ML) and CSE(DS) branches. Interested eligible candidates who have not taken admission in any other institution can attend for spot Admission on 30.07.2024 at 11:00am. Students are advised to attend Spot Admissions with all Original Certificates and necessary fee. Admissions will be made as per the guidlines issued by the Convener TGECET-2024
Note: The Candidates admitted under Spot Admissions are not eligible for any fee reimbursement/ Scholarship.
Date: 25.07.2024 Sd/-Principal
College Code: VGWL | Contact No. 8886536969 | www.vecw.edu.in

హనుమకొండ చౌరస్తా : అంబేద్కర్ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న వీసీకే, ప్రజాసంఘాల నాయకులు

హసన్‌పర్తి : భీమారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఎల్కతుర్తి : మండల కేంద్రంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న సీపీఐ నాయకులు

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ రాజీనామా చేయాలి
- అంబేద్కర్ సెంటర్‌లో వీసీకే, ప్రజాసంఘాల నిరసన
- పలు చోట్ల బడ్జెట్ ప్రతుల దహనం

హనుమకొండ చౌరస్తా, జూలై 25 : వికసిత్ భారత్ బడ్జెట్ పేరుతో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు ఒక్క రూపాయి కేటాయించలేదని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్‌లో గురువారం నిరసన తెలిపారు. వీసీకే వరంగల్ జిల్లా అధ్యక్షుడు కన్నాల రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ.. 8 సీట్లు బీజేపీకి తెలంగాణ ప్రజలు ఇచ్చారని, కానీ బీజేపీ తెలంగాణకు బడ్జెట్‌లో గుండు సున్నా ఇచ్చిందని విమర్శించారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అసెంబ్లీ నుంచి బీజేపీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేసి ముఖం చాటేశారని విమర్శించారు. దక్షిణాది ఆత్మగౌరవ వేదిక రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్ మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్‌లో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేశారని, మోదీ కుర్చీని కాపాడుకోవడానికి బీహార్, ఏపీకి మాత్రమే నిధులు కేటాయించారని మండిపడ్డారు. ఆలిండియా ఓబీసీ జాక్ కన్వీనర్ సాయిని నరేందర్, డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, వీసీకే రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్, నాయకులు మచ్చ విశ్వతేజ, వినయ్, బీసీ నాయకుడు నిరంజన్ పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మోదీ విధానాలు..

రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మోదీ విధానాలు కనిపిస్తున్నాయని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర చైర్మన్, ఆర్థికవేత్త ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. కేయూ పూర్వ విద్యార్థి కేంద్రం ప్రాంగణంలో ఆయన మాట్లాడారు. విభజన చట్టంలోని అనేక అంశాలకు నిధులు ఇవ్వకుండా దశాబ్ద కాలంగా బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, మూడో పర్యాయం అధికారం చేపట్టిన తర్వాత రూ.48 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి బీజేపీయేతర ప్రభుత్వాలపై వివక్ష చూపెట్టారని మండిపడ్డారు. పూలే ఆశయసాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సంగని మల్లేశ్వర్, పాస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాని శ్రీనివాస్, నాయకులు వంగాల సుధాకర్, కొట్టె భాస్కర్, బిక్కునాయక్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం..

ఎల్కతుర్తి : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఆరోపిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఎల్కతుర్తిలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. తెలంగాణపై కేంద్రం సవతితల్లి ప్రేమ చూపించిందని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, నాయకులు కర్రె లక్ష్మణ్, మర్రి శ్రీనివాస్, శనిగరపు రాజ్‌కుమార్, తండా మొండయ్య పాల్గొన్నారు.

భీమారంలో దిష్టిబొమ్మల దహనం..

హసన్‌పర్తి : బడ్జెట్‌లో విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించి, కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకే నిధులు తగ్గించారని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు నద్దునూరి అశోక్ స్టాలిన్ మండిపడ్డారు. భీమారం జంక్షన్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం చేశారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లను సవరించి విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు ప్రణీత్‌గౌడ్, కార్యదర్శి భాషబోయిన సంతోశ్, ఉపాధ్యక్షుడు చరణ్, సహాయ కార్యదర్శి రవితేజ పాల్గొన్నారు.

విద్యారంగానికి నిధులు పెంచాలి

శాయంపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపులు సరిగా లేవు. వ్యవసాయానికి పావు వంతు సుమారు రూ.72,659 కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయం. విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం కేవలం రూ. 21,292 కోట్లు కేటాయించింది. ఇది మొత్తం బడ్జెట్లో కేవలం 7.3 శాతం మాత్రమే. గత ప్రభుత్వం విద్యా రంగానికి కేవలం నామమాత్రపు కేటాయింపులు చేసిందని గతంలో విమర్శించిన వారే ఇప్పుడు మొండి చేయి చూపడం దారుణం. అంగన్‌వాడీల్లో ప్రీస్కూల్ ప్రవేశపెట్టడం సంతోషించదగ్గ విషయం. విద్యారంగాన్ని కాపాడుకునేందుకు బడ్జెట్లో నిధులు పెంచాల్సిన అవసరం ఉంది. ఉద్యోగుల భద్రత కల్పించే చర్యలు తీసుకోవాలి.

– పెండెం రాజు, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

క్రీడలకు నిధులపై హర్షం

హనుమకొండ చౌరస్తా, జూలై 25 : రాష్ట్ర బడ్జెట్‌లో క్రీడల కోసం రూ.325 కోట్లు కేటాయిండం హర్షించదగ్గ విషయమని వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బైరబోయిన కైలాశ్‌యాదవ్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క, క్రీడల ముఖ్య సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ చైర్మన్ శివసేనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపేందుకు శుక్రవారం జేఎన్ఎస్ మెయిన్ గేట్ వద్ద పాలాభిషేకం నిర్వహిస్తామని తెలిపారు.

ప్రీ పీహెచ్‌డీ నోటిఫికేషన్ వాయిదా

హనుమకొండ చౌరస్తా, జూలై 25 : కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం 24న విడుదల చేసిన ప్రీ పీహెచ్‌డీ పరీక్ష ఫీజు నోటిఫికేషన్‌ను వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి బీఎస్ఎల్ సౌజన్య తెలిపారు. కొన్ని విభాగాల్లో ప్రీ పీహెచ్‌డీ కోర్స్ వర్క్ పూర్తి కానందున పరిశోధక విద్యార్థుల విజ్ఞప్తి మేరకు వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. మళ్లీ పరీక్ష ఫీజు నోటిఫికేషన్ ఎప్పుడు విడుదల చేసేది తర్వాత ప్రకటిస్తామని తెలిపారు.

7 నుంచి కేయూ పీజీ రెండో సెమిస్టర్ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, జూలై 25 : కేయూ పీజీ ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ రెండో సెమిస్టర్ పరీక్ష టైం టేబుల్‌ను అధికారులు విడుదల చేశారు. ఆగస్టు 7న మొదటి పేపర్, 9న రెండో పేపర్, 12న మూడో పేపర్, 14న నాలుగో పేపర్, 16న ఐదో పేపర్, 19న ఆరో పేపర్ ఉంటుందని, పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.

గిరిజన విజ్ఞానపీఠంలో రెగ్యులర్ ఎంఏ తెలుగు కోర్సు

హనుమకొండ చౌరస్తా, జూలై 25 : హంటర్ రోడ్డులోని జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో తెలుగు విశ్వవిద్యాలయం 2024–25 నుంచి రెగ్యులర్ ఎంఏ తెలుగు కోర్సును నూతనంగా ప్రవేశపెడుతున్నట్లు పీఠాధిపతి ప్రొఫెసర్ భూక్యా బాబురావు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆగస్టు 9 వరకు www.teluguuniversity.ac.inలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్, జూలై 25 : ప్రభుత్వ దవాఖానల్లో మౌలిక వసతులు కల్పించి ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ప్రభుత్వ హాస్పిటళ్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సూపరింటెండెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వారం రోజుల్లో అన్ని ప్రభుత్వ దవాఖానల్లో వార్డులు, బెడ్లకు నంబర్లు వేయాలని, రోగుల వద్ద సహాయకులుగా ఉండే వారికి ఉపయోగపడేలా పేషెంట్ ఏ వార్డు, ఏ బెడ్‌పై ఉన్నది హాస్పిటల్ బోర్డులపై ప్రదర్శించాలన్నారు. తాగునీరు, శానిటేషన్, విద్యుత్ నిరంతరం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జనరేటర్ల వాడకం లాగ్ బుక్‌లను పెట్టాలని, రోజువారీగా టెక్నిషియన్ల పని విధానాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. వారం రోజుల్లో రెండుసార్లు రిజిష్టర్లను సూపరింటెండెంట్లు తనిఖీ చేయాలన్నారు. దాతలు, సంస్థలను గుర్తించి దవాఖానలకు అవసరమైన వస్తువులను సేకరించాలని సూచించారు. ఆటోమేటిక్ జనరేటర్లను సమకూర్చుకోవాలన్నారు. అంబులెన్స్‌లకు సీఎస్ఆర్ నిధుల కోసం ప్రయత్నాలు చేయాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం సూపరింటెండెంట్లకు సహాయ పడేందుకు కో ఆర్డినేటర్లను నియమించామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, పరకాల ఆర్డీవో నారాయణ, డీఎంహెచ్‌వో సాంబశివరావు పాల్గొన్నారు.

వర్షాల వల్ల నష్టాలు కలుగకుండా చూడాలి

ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

హనుమకొండ సబర్బన్, జూలై 25 : వర్షాల వల్ల కలిగే నష్టాలపై ముందస్తుగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి సూచించారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో అన్ని సర్కిళ్ల ఎస్ఈ, డీఈ ఆపరేషన్, ఎస్ఏవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ వర్షాల వల్ల నీట మునిగే సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ప్లింత్‌లు, లైన్ల ఎత్తు పెంపు ముందస్తుగా గుర్తించి పనుల అంచనాలు రూపొందించాలన్నారు. మున్సిపాలిటీ, టౌన్ పరిధిలో 11కేవీ ఫీడర్లు, రింగ్ మెయిన్ సిస్టంగా మార్పు చేసుకుంటే ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే మరొక ఫీడర్ ద్వారా సరఫరా అందించడం ద్వారా అంతరాయాలు తగ్గించవచ్చన్నారు. వ్యవసాయ సర్వీసుల్లో జాప్యం లేకుండా మంజూరు చేయాలన్నారు. డివిజన్ల వారీగా చర్యలు చేపట్టి విద్యుత్ బిల్లుల బకాయిలు వసూలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డైరెక్టర్లు బీ శోక్‌కుమార్, టీ సదర్‌లాల్, వీ తిరుపతిరెడ్డి, సీఈలు కే కిషన్, రాజుచౌహాన్, జీఎం దేవేందర్, వేణుబాబు, అన్నపూర్ణ, అంకూష్, డీఈ శ్రీధరాచారి పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాల పెంపే లక్ష్యం : డీఈవో

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈవో అబ్దుల్ హై

హనుమకొండ చౌరస్తా, జూలై 25 : అభ్యసన సామర్థ్యాల పెంపే లక్ష్యంగా ఉపాధ్యాయ శిక్షణలు ఉంటాయని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ మహ్మద్ అబ్దుల్ హై అన్నారు. హనుమకొండ లష్కర్‌బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల రిసోర్స్ టీచర్ల ప్రణాళిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఒకటి నుంచి 10వ తరగతి విద్యార్థుల వరకు అభ్యసన సామర్థ్యాలు పెంచేలా జిల్లాస్థాయి రిసోర్స్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 27, 30 తేదీల్లో జిల్లా స్థాయి శిక్షణలు, 31 నుంచి ఆగస్టు 2 వరకు కాంప్లెక్స్ స్థాయిలో శిక్షణలు ఉంటాయని తెలిపారు. 2024– 25లో విద్యార్థుల ప్రమాణాలు పెంచడానికి జిల్లా విద్యాశాఖ కృషి చేస్తుందన్నారు. ఈ మేరకు ఉపాధ్యాయులకు అవసరమైన సహాయం అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గుణాత్మక విద్య సమన్వయకులు ఏ శ్రీనివాస్, జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీనివాసస్వామి, స్టేట్ రిసోర్స్ టీచర్లు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన డీఈవో

జిల్లా విద్యాశాఖాధికారిగా మహ్మద్ అబ్దుల్‌హై గురువారం బాధ్యతలు స్వీకరించారు. 20 రోజుల క్రితం అనారోగ్య కారణాలతో సెలువులో ఉన్నారు. ఆరోగ్యం కుదుటపడడంతో వాసంతి నుంచి బాధ్యతలు చేపట్టారు. కాగా, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్(ఏసీజీఈ)గా విధులు నిర్వర్తిస్తున్న చలపతిరావు హైదరాబాద్‌లోని విద్యాశాఖకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో భువనేశ్వరి బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా అసిస్టెంట్ డైరెక్టర్(ఏడీ)గా రాంకుమార్ ఉద్యోగ విరమణ పొందారు. ప్రస్తుతం ఆయన స్థానంలో హైదరాబాద్ విద్యాశాఖలో పనిచేస్తున్న సత్యనారాయణకు బాధ్యతలు కేటాయించారు. తాత్కాలికంగా ఫైనాన్షియల్ అకౌంట్స్ ఆఫీసర్ మధుసూదన్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

బంధం చెరువు మత్తడి ధ్వంసం

వృథాగా పోతున్న చెరువు నీరు

చర్యలు తీసుకోవాలని కోరుతున్న రైతులు

ధ్వంసమైన బంధం చెరువు మత్తడి రాళ్లు

శాయంపేట, జూలై 25 : మండలంలోని గట్లకనపర్తి శివారు బంధం చెరువు మత్తడిని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటన గురువారం జరిగింది. బంధం చెరువు కింద వందలాది ఎకరాలు సాగవుతున్నాయని, అధికారులు పట్టించుకోకపోవడంతో చెరువు పరిస్థితి ఆగం అయిందన్నారు. మత్తడి పైలేయర్ ప్రతి వర్షాకాలం ఊడిపోతూ నీరు వృథాగా పోతున్నదని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రస్తుత వర్షాలకు చెరువులోకి నీరు చేరుకుందో చూద్దామని స్థానిక రైతులు వెళ్లి చూడగా, మత్తడిని ఎవరో ధ్వంసం చేసినట్లు గుర్తించారు. ధ్వంసం చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

'సమస్యల వలయంలో పాఠశాలలు'

హనుమకొండ చౌరస్తా, జూలై 25 : ప్రభుత్వ పాఠశాలలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయని, పాలకులు పట్టించుకోకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడంలేదని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేశ్‌నాయక్ అన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం హనుమకొండలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులకు తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గ్రౌండ్, లైబ్రరీ, క్రీడా సామగ్రి, స్కావెంజర్లు లేకుండా విద్యార్థులు చదువులను ఎలా కొనసాగిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ రాకేశ్, రాజేశ్, మహేశ్, రాజు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

హనుమకొండ చౌరస్తా, జూలై 25 : రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.7 వేల కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆరెపల్లి సుజిత్ డిమాండ్ చేశారు. గురువారం జూనియర్ కాలేజీ జంక్షన్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇక నుంచి స్కాలర్‌షిప్‌ను రూ.3 వేలకు పెంచి నెలవారీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వరంగల్ మహానగర కార్యదర్శి తాళ్లపల్లి అరుణ్, జోనల్ ఇన్‌చార్జులు శ్రీనివాస్, శ్రవణ్‌కుమార్, శ్రీశాంత్, నాయకులు మనోజ్, సర్దార్, పవన్ పాల్గొన్నారు.

'రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి అరకొర నిధులు'

హనుమకొండ చౌరస్తా, జూలై 25 : కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7.31 శాతం నిధులు కేటాయించడం తీవ్ర నిరాశను కలిగించిందని డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అటుకుల శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షులు కటుకూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భారతి ఆవేదన వ్యక్తం చేశారు. కొంతకాలంగా మేధావులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు విద్యా రంగానికి 20 శాతం తగ్గకుండా నిధులు కేటాయించాలని పదేపదే కోరుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తగినన్ని నిధులు కేటాయించకపోతే పేద విద్యార్థులకు నాణ్యమైన, సమానమైన విద్య అందించడం సాధ్యం కాదన్న విషయ